

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 12-01-2026 | సంపుటి - 26 | సంచిక -236 | రూ : 4 | పేజీలు: 8

### సోమనాథుడికి ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు

## ఘనంగా 'శౌర్య యాత్ర'

- సోమనాథ్ ఆలయంలో ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు, అభిషేకం
- 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' వేడుకల్లో భాగంగా పర్యటన
- శౌర్య యాత్రలో పాల్గొని డమరుకం వాయించిన ప్రధాని
- ఆలయ పునర్నిర్మాణానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఉత్సవాలు
- రాజ్‌కోట్, గాంధీనగర్‌లో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న మోదీ





2లో

### 16 నుంచి సీఎం

# మున్సిపల్ ప్రచారం

- ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి శ్రీకారం
- అదేరోజు సదర్‌మాట్ బ్యారేజీ ప్రారంభం
- ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులకే సభల బాధ్యతలు!

2లో





2లో

### 2026లో తొలి ప్రయోగానికి

## ఇస్రో సిద్ధం... కొనసాగుతున్న కౌంట్

- పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్‌తో 'అన్వేష' ఉపగ్రహం ప్రయోగం
- శ్రీహరికోట నుంచి సోమవారం ఉదయం 10:17 గంటలకు నింగిలోకి
- రక్షణ, విపత్తు నిర్వహణలో కీలకపాత్ర పోషించనున్న 'అన్వేష'
- 'అన్వేష'తో పాటు మరో 15 ఉపగ్రహాలను మోసుకెళ్లనున్న రాకెట్

### సామాన్యుడికీ విమానాశ్రయ విందు

## 'ఉడాన్ యాత్రి కెఫే' ప్రారంభం!

- పది రూపాయలకే టీ, రూ. 20కే కాఫీ, అతి తక్కువ ధరలకే స్నాక్స్ అందుబాటులోకి
- విమానాశ్రయాల్లో ఆహార పదార్థాల అధిక ధరల నుంచి సామాన్య ప్రయాణికులకు విముక్తి
- శంషాబాద్ విమానాశ్రయంలోని ఇంటర్నేషనల్ డిపార్చర్స్, చెక్-ఇన్ హాల్, గేట్ నంబర్ 1 వద్ద ఏర్పాటు

2లో






2లో

### పవనన్న..

## తపన అద్భుతం

- డిప్యూటీ సీఎం పవన్‌కు మంత్రి లోకేశ్ అభినందనలు
- జపనీస్ కత్తిసాము 'కెంజుట్సు'లో పవన్ అధికారిక ప్రవేశం
- ఎంత ఎదిగినా నేర్చుకోవాలనే పవన్ తపన స్ఫూర్తిదాయకమన్న లోకేశ్
- పవన్ కల్యాణ్ నేటి తరానికి ఆదర్శమని కొనియాడిన మంత్రి



2లో

### భారత్‌పై దాడులకు

## వేలమంది బాంబర్లు సిద్ధం..

- భారత్‌పై దాడులకు సిద్ధంగా వేలాది మంది బాంబర్లు
- జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ పేరిట ఆడియో క్లిప్ వైరల్
- నిజమైన సంఖ్య చెబితే ప్రపంచం షాకవుతుందంటూ హెచ్చరిక
- సోషల్ మీడియాలో తీవ్ర ఆగ్రహావేశాలు

### ఏపీలో 6 రోజుల్లో ..

## 52 కిలోమీటర్ల రహదారి నిర్మాణం

- రాష్ట్రంలో జాతీయ రహదారి నిర్మాణంలో సరికొత్త గిన్నిస్ రికార్డులు
- బెంగళూరు-విజయవాడ కారిడార్ పనుల్లో 6 రోజుల్లో 52 కి.మీ. నిర్మాణం
- సత్యసాయి జిల్లాలో రెండు విభాగాల్లో రికార్డులు నమోదు
- నిర్మాణ సంస్థ, అధికారులను అభినందించిన సీఎం చంద్రబాబు
- ఈ కారిడార్‌పై మొత్తంగా నాలుగు గిన్నిస్ రికార్డులు

2లో



# ఏపీలో 6 రోజుల్లో 52 కిలోమీటర్ల రహదారి నిర్మాణం... 4 గిన్నిస్ రికార్డులు నమోదు


ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారి నిర్మాణ పనులు రికార్డు స్థాయిలో దూసుకెళుతున్నాయి. బెంగళూరుకడపవిజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో భాగంగా నేషనల్ హైవే అథారిటీ (ఎన్‌హెచ్‌ఏఐ) మరో రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది. కేవలం 6 రోజుల్లో 52 కిలోమీటర్ల (156 లేన్ కిలోమీటర్లు) మేర రహదారిని నిర్మించి ఈ ఘనత సాధించింది. సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని వానవోలు వంకరకుంట ఓదులపల్లె సెక్షన్‌లోని ప్యాకేజ్ 2, 3 పనుల్లో ఈ రికార్డులు నమోదయ్యాయి. ఈ నెల 6వ తేదీ ఉదయం 10.07 గంటల నుంచి 11వ తేదీ ఉదయం వరకు నిరంతరాయంగా పనులు చేపట్టారు. ఈ క్రమంలో రికార్డు స్థాయిలో 57,500 మెట్రిక్ టన్నుల కాంక్రీటును వేయడం, అత్యంత వేగంగా పేవింగ్ పూర్తి చేయడం ద్వారా రెండు విభాగాల్లో గిన్నిస్ రికార్డులు దక్కాయి. ఈ బృహత్కార్యం కోసం కాంట్రాక్ట్ సంస్థ రాజ్ పథ్ ఇన్‌ఫ్రాకాన్.. 70 టిప్పర్లు, 5 మిక్సింగ్ ప్లాంట్లు, 17 రోలర్లను వినియోగించింది. పూర్తి నాణ్యతా ప్రమాణాలతో ఈ పనులను పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఇదే సంస్థ గతంలో ఒక్క



రోజులో 28.896 లేన్ కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించి రెండు గిన్నిస్ రికార్డులు సాధించింది. తాజా విజయంతో బెంగళూరు విజయవాడ ఎకనమిక్ కారిడార్‌కు మొత్తంగా నాలుగు గిన్నిస్ రికార్డులు లభించినట్లయింది. ఈ రికార్డు విజయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఎన్‌హెచ్‌ఏఐ, రాష్ట్ర అధికారులు, రాజ్ పథ్ ఇన్‌ఫ్రాకాన్ సంస్థకు ఆయన అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఎకనామిక్ కారిడార్‌కు సంబంధించిన మిగిలిన పనులను కూడా వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

# పవనన్న తపన అద్భుతం

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అరుదైన ఘనత సాధించడంపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రశంసలు కురిపించారు. పురాతన జపనీస్ కత్తిసాము కళ 'కెంజుట్సు'లో పవన్ అధికారికంగా ప్రవేశం పొందారని, ఈ సందర్భంగా ఆయనకు మనఃపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు లోకేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. "పురాతన జపనీస్ కత్తిసాము కళ 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం పొందిన పవనన్న జిజ్ఞాస అద్భుతం. తెలుగు వారి అభిమాన కథానాయకుడై సినీ రంగంలో బహుముఖ ప్రతిభతో పవర్ స్టార్ గా ఎదిగారు.



రాజకీయాల్లో ప్రజాభిమానం సంపాదించారు. సినిమాల్లో ప్రవేశించక ముందే మార్షల్ ఆర్ట్స్‌లో నిష్ణాతులయ్యారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం, ఎంత విజ్ఞానం సంపాదించినా ఇంకా కొత్త అంశాలు నేర్చుకోవాలనే పవనన్న తపన నేటి తరానికి స్ఫూర్తి" అని కొనియాడారు.

# 2026లో తొలి ప్రయోగానికి ఇస్రో సిద్ధం...

## కొనసాగుతున్న కౌంట్ డౌన్

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) 2026 సంవత్సరంలో తన తొలి ప్రయోగానికి సిద్ధమైంది. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీఓ) రూపొందించిన 'అన్వేష' భూపరిశీలన ఉపగ్రహాన్ని పీఎస్‌ఎల్వీ సీ62 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపనుంది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి జనవరి 12వ తేదీ ఉదయం 10:17 గంటలకు ఈ ప్రయోగం జరగనుంది. ఇందుకు సంబంధించిన 22.5 గంటల కౌంట్‌డౌన్ ఆదివారం మధ్యాహ్నం 12:17 గంటలకు మొదలైంది. 'అన్వేష' ఉపగ్రహం దేశ రక్షణ, వాతావరణ అధ్యయన రంగాల్లో అత్యంత కీలకం కానుంది. హైపర్‌స్పెక్ట్రల్ ఇమేజింగ్ టెక్నాలజీతో పనిచేసే ఈ ఉపగ్రహం భూమి ఉపరితలాన్ని అత్యంత సూక్ష్మంగా పరిశీలించగలదు. దీని ద్వారా సరిహద్దుల వద్ద పర్యవేక్షణ, వ్యూహాత్మక నిఘా కార్యకలాపాలకు కీలక సమాచారం అందుతుంది. అంతేకాకుండా, వాతావరణ మార్పులను అధ్యయనం చేయడం, తుఫానులు, వరదలు వంటి ప్రకృతి విపత్తులను ముందుగానే పసిగట్టి హెచ్చరికలు జారీ చేయడంలో ఇది సహాయపడనుంది. ఈ మిషన్‌లో 'అన్వేష' ప్రధాన ఉపగ్రహం కాగా, దీనితో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలను కూడా ఒకేసారి నింగిలోకి పంపుతున్నారు. వీటిలో 7 దేశీయ, 8 విదేశీ ఉపగ్రహాలు ఉన్నాయి. హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ 'టేక్‌మీ2స్పేస్' రూపొందించిన ఉపగ్రహం కూడా వీటిలో ఉండటం విశేషం. పీఎస్‌ఎల్వీ రాకెట్‌కు ఇది 64వ మిషన్. షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈ ప్రయోగం జరగనుండగా, ఇస్రో శాస్త్రవేత్తలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భారత అంతరిక్ష ప్రయోగాల్లో మరో మైలురాయిగా నిలవనున్న ఈ ప్రయోగంపై దేశవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# సామాన్యుడికీ విమానాశ్రయ విందు

సామాన్య విమాన ప్రయాణికులపై ఆర్థిక భారాన్ని తగ్గించే దిశగా ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (AAI) తీసుకున్న కీలక నిర్ణయం కార్యరూపం దాల్చింది. శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (RGIA)లో 'ఉడాన్ యాత్రి కెఫే' శనివారం నుంచి తన సేవలను ప్రారంభించింది. విమానాశ్రయాల్లో ఆహారం, పానీయాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, సామాన్యుడు కనీసం టీ తాగే పరిస్థితి కూడా లేదని ప్రయాణికులు గత కొంతకాలంగా ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ అంశం పార్లమెంటులో కూడా చర్చకు రావడంతో, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తక్కువ ధరల కెఫేలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే గతేడాది జనవరిలో కోల్‌కతాలో తొలి కెఫే ప్రారంభం కాగా, ఇప్పుడు హైదరాబాద్‌లో రెండోది అందుబాటులోకి వచ్చింది. ఈ కెఫేలో టీ కేవలం రూ. 10లకే లభిస్తుండగా, కాఫీ రూ. 20లకు అందిస్తున్నారు. ప్రయాణికులు విమానం ఎక్కేముందు నామమాత్రపు ధరలకే అల్పాహారం, స్నాక్స్ కూడా ఇక్కడ తీసుకోవచ్చు. "ప్రయాణికుల సేవల నాణ్యతను పెంచడంలో ఉడాన్ యాత్రి కెఫే ఒక ప్రధాన అడుగు" అని విమానాశ్రయ అధికారులు సామాజిక మాధ్యమం ఎక్స్ (X) ద్వారా వెల్లడించారు. అంతర్జాతీయ ప్రయాణికుల చెక్‌ఇన్ హాల్ గేట్ నంబర్ 1 వద్ద ఉన్న ఈ కెఫే పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళపై దాడి కేసు...

## విశాఖ పోలీసుల పనితీరును ప్రశంసించిన సీఎం

విశాఖపట్నంలో ఓ మహిళపై జరిగిన దాడి కేసును గంటల వ్యవధిలోనే ఛేదించి, నిందితుడిని అదుపులోకి తీసుకున్న నగర పోలీసుల పనితీరును ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. స్పష్టమైన ఆధారాలు లేకపోయినా, కేసును ఛేదించడంలో పోలీసులు చూపిన చొరవ, వృత్తి నైపుణ్యం ప్రశంసనీయమని కొనియాడారు. ఇదే సమయంలో, విశాఖ బ్రాండ్ ఇమేజ్‌కు భంగం కలిగించేలా వ్యవహరించే వారిని ఉపేక్షించేది లేదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే, రెండు రోజుల క్రితం విశాఖ నగరంలోని జగదాంబ సెంటర్ వద్ద విజయదుర్గ అనే మహిళపై ఓ వ్యక్తి దాడి చేసి, అసభ్య పదజాలంతో దూషించాడు. ఈ ఘటనపై ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో పాటు, పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై తక్షణం స్పందించిన పోలీసులు, రంగంలోకి దిగి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. ఎలాంటి బలమైన ఆధారాలు లేనప్పటికీ, తమ నైపుణ్యంతో నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అయితే, ప్రాథమిక విచారణలో నిందితుడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని తేలింది. ఈ పరిణామంపై బాధితురాలు విజయదుర్గ పోలీసుల పనితీరు పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. సమాచారం ఇచ్చిన వెంటనే వారు స్పందించిన తీరు అద్భుతమని చెప్పారు. అనంతరం ఆమె స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, నిందితుడిని చూసి అతను మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నట్లు నిర్ధారించుకున్నారు. ఈ నేపథ్యంలో, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవద్దని, బదులుగా మానసిక ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించాలని పోలీసులకు ఆమె విజ్ఞప్తి చేయడం గమనార్హం. ఈ మొత్తం ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, విశాఖలో శాంతిభద్రతలు ఎంత అద్భుతంగా ఉన్నాయో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనమని అన్నారు. మహిళల భద్రత విషయంలో విశాఖ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని గుర్తుచేశారు. ప్రజల భద్రతకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా మరింత అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులకు సూచించారు. చిన్న చిన్న ఘటనలను అడ్డం పెట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లాలని చూస్తూ, విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయాలని ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

# భారత్‌పై దాడులకు వేలమంది బాంబర్లు సిద్ధం...

నిషేధిత ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజహర్‌దిగా చెబుతున్న ఓ కొత్త ఆడియో రికార్డింగ్ ఆదివారం ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమైంది. భారత్‌పై దాడులకు వేలాది మంది ఆత్మాహుతి దళ సభ్యులు సిద్ధంగా ఉన్నారంటూ అందులో చేసిన హెచ్చరికలు సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ ఆడియో క్లిప్ వైరల్ కావడంతో నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆడియో క్లిప్‌లో, వెయ్యి మందికి పైగా ఆత్మాహుతి బాంబర్లు ఏ క్షణంలోనైనా భారత్‌ను లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగేందుకు సిద్ధంగా ఉన్నారని అజహర్ చెప్పినట్టుగా ఉంది. "వీళ్లు ఒకరు, ఇద్దరు, వంద కాదు.. వెయ్యి మంది కూడా కాదు. అసలు సంఖ్య చెబితే ప్రపంచ మీడియాలో రేపు పెను సంచలనం అవుతుంది" అని అందులో హెచ్చరించాడు. తమ యోధులు ప్రాపంచిక సుఖాల కోసం కాకుండా 'షహాదత్' (అమరత్వం) కోసం సిద్ధంగా ఉన్నారని కూడా ఆ వాయిస్ పేర్కొంది. అయితే, ఈ ఆడియో రికార్డింగ్ ఎప్పటిది, దీని ప్రామాణికత ఎంతవరకు నిజమనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. దీనిని స్వతంత్రంగా ధృవీకరించాల్సి ఉంది. ఐక్యరాజ్యసమితి ద్వారా అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించబడిన మసూద్ అజహర్, పాకిస్థాన్ గడ్డపై నుంచి భారత్‌పై విషం చిమ్ముతూ అనేక ఉగ్రదాడులకు కుట్ర పన్నిన విషయం తెలిసిందే.

# సోమనాథుడికి ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లోని ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' వేడుకల్లో భాగంగా ఆయన ఆలయానికి విచ్చేసి, సోమనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రధాని స్వయంగా అభిషేకం, హారతి ఇచ్చి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు, పరిపాలన అధికారులతో ముచ్చటించారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన 'శౌర్య యాత్ర'లో ప్రధాని పాల్గొన్నారు. సోమనాథ్ ఆలయ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన ఎందరో వీరుల



గౌరవార్థం ఈ యాత్రను నిర్వహిస్తారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన వీక్షించారు. యాత్ర సాగుతున్న దారి పొడవునా ప్రజలు బారులు తీరి 'మోదీమోదీ' నినాదాలతో, పూలు చల్లుతూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. శివుడికి ప్రతీకగా భావించే డమరుకం శబ్దాలు మిన్నంటగా, ప్రధాని మోదీ కూడా ఉత్సాహంగా డమరుకాన్ని చేతుల్లోకి తీసుకుని వాయించారు. ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. సోమనాథ్ పర్యటన అనంతరం ప్రధాని రాజ్‌కోట్, గాంధీనగర్‌లలో పర్యటించనున్నారు. రాజ్‌కోట్‌లో ట్రేడ్ షో, వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సును ప్రారంభించనున్నారు. గాంధీనగర్‌లో అహ్మదాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ ఫేజ్ 2 మార్గాన్ని ఆయన ప్రారంభిస్తారు.



# వనదేవతల వైభవాన్ని ప్రపంచానికి చాటుతాం

తాడ్వాయి, ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో మహా జాతరను విజయవంతంగా నిర్వహించి వనదేవతలు సమ్మక్క, సారలమ్మల వైభవాన్ని ప్రపంచానికి చాటుతామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లు, గద్దెల పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు ఆదివారం రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, సాంఘిక, గిరిజన సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో కలిసి ఆయన మేడారాన్ని సందర్శించారు. స్థానిక హరిత హోటల్‌లో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో భట్టి మాట్లాడుతూ రూ.251 కోట్లు వెచ్చించి గద్దెల ప్రాంగణం పునర్నిర్మాణ పనులను చేపడుతున్నామన్నారు. రెండ్రోజుల్లో పనులన్నీ పూర్తవుతాయన్నారు.

# 16 నుంచి సీఎం మున్సిపల్ ప్రచారం

హైదరాబాద్: సంక్రాంతి పండగ తరవాత మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టబోతున్నారు. ఈ నెల 16న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో పర్యటన ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా బహిరంగసభలో ప్రసంగిస్తారు. అదేరోజు సదర్‌మాట్ బ్యారేజీ ప్రారంభోత్సవంతో పాటు, చనాఖాకోర్టా ప్రాజెక్టు సందర్శన, సభ ఉంటుందని కాంగ్రెస్ పార్టీవర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమాలతోనే మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. వాస్తవానికి ఫిబ్రవరి 3న జడ్చర్లలో నిర్వహించే బహిరంగ సభతో ప్రచారం ప్రారంభించాలని అనుకున్నా సమయం సరిపోదని.. అంతకన్నా ముందే జరపాలని తాజాగా నిర్ణయించారు.

శంకుస్థాపనలు.. సభలు.. ఈ నెల 17న జడ్చర్లలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి, మహబూబ్‌నగర్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపన చేసి, ఇదే పట్టణంలో ఏర్పాటుచేసే బహిరంగసభలో ప్రసంగించనున్నారు. 18న పాలేరులో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనల అనంతరం ఖమ్మం పట్టణంలో నిర్వహించే ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తారు. అనంతరం అక్కడే సీపీఐ వందేళ్ల సభలో పాల్గొంటారు. అదేరోజు సాయంత్రం ములుగు జిల్లా మేడారం చేరుకుని, అక్కడ రాత్రి బస చేస్తారు. 19న ఉదయం 6.30 గంటలకు కొత్తగా నిర్మించిన సమ్మక్కసారలమ్మ గద్దెలను సీఎం ప్రారంభించి మొక్కులు తీర్చుకుని హైదరాబాద్ చేరుకుంటారు. అదేరోజు సాయంత్రం దావోస్‌కు బయలుదేరి వెళతారు. అక్కడినుంచి 25న అమెరికా వెళతారని తెలుస్తోంది. ఫిబ్రవరి ఒకటో తేదీన రేవంత్ తిరిగి హైదరాబాద్‌కు వస్తారని పార్టీవర్గాలు చెబుతున్నాయి. ఈ కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించలేదు.

ఒక్కోచోట లక్ష మందితో సభ: ఫిబ్రవరి 3 నుంచి మళ్లీ ఉమ్మడి జిల్లాల్లో వరసగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సభలు ఏర్పాటు చేయనున్నారు. మున్సిపల్ ఎన్నికలకు హైదరాబాద్ మినహా మిగిలిన 9 ఉమ్మడి జిల్లాల్లో ఒక్కోచోట లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలనేది కాంగ్రెస్ ప్రచార వ్యూహం. ఈ సభలను విజయవంతం చేయడానికి ఒక్కో లోక్‌సభ నియోజకవర్గం లేదా ఒక ఉమ్మడి జిల్లా పర్యవేక్షణ బాధ్యతలను ఒక్కో మంత్రికి అప్పగించాలని సీఎం ఇప్పటికే సూచించారు. ఈ మేరకు ఏ జిల్లాకు ఏ మంత్రి అనేది పార్టీ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. లోక్‌సభ నియోజకవర్గాలకు కాకుండా.. ఉమ్మడి జిల్లాలకు ప్రస్తుతం ఇన్‌ఛార్జి మంత్రులుగా ఉన్నవారికే సభల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలనే యోచనలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) ఉన్నట్లు సమాచారం. పీసీసీ రూపొందించిన ప్రతిపాదనలపై ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించిన తరవాత మంత్రుల జాబితాను విడుదల చేస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ 'ఈనాడు'కు చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం వార్డులు, ఛైర్మన్ పదవులు గెలవాలనే లక్ష్యంతో సభలు, ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## వడ్డే ఓబన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

**- బోదాసు నర్సింహ్మా**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: రేనాటి యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న ఆశయ సాధనకు కృషి చేయాలని తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు బోదాసు నర్సింహ్మా అన్నారు. చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో చౌటుప్పల్ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సామిరెడ్డి భారతమ్మ జనార్ధన్ రెడ్డితో కలిసి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బోదాసు నర్సింహ్మా మాట్లాడుతూ వడ్డెర జాతిలో పుట్టిన యోధుడు ఓబన్న అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర సమరయోధుడు అని కొనియాడారు. రేనాటి యుద్ధ వీరునిగా చేసిన పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జై కేసారం ఉప సర్పంచ్ బోదాసు స్వాతి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గ్రామ అధ్యక్షుడు కొర్పూరి సైదులు, తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ జై కేసారం గ్రామ శాఖ అధ్యక్షుడు బోదాసు వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ బండమీది యాదగిరి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ దొడ్డి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## పార్కుల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించవచ్చు

*** బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**



జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : పార్కుల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించవచ్చని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం జీడిమెట్ల డివిజన్ మహా నగర్ ఎస్టేట్స్ లో రూ. 8.74 లక్షల తో నూతనంగా అభివృద్ధి చేసిన పార్కును బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నార్ల కంటి కుమార్, ఉపాధ్యక్షులు భూక్య రవీందర్ నాయక్, సంయుక్త కార్యదర్శి కె. కవికాజ్, ఈశ్వర్ రావు, భాస్కర్ నాయుడు, కోశాధికారి సింగం ధర్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ యాదగిరి, వెంకటేశ్వరరావు, కె.రాజు, సంక్షేమ సంఘం సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, కెపి.వినయ్, నార్ల కంటి శ్యామ్, ఆటో బలరాం, కుంట వేణు, కాలే గణేష్, బాల మల్లేష్, విజయ హరీష్, జయం చారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎనగండి తండ నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం ఎనగండి తండ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గ్రామ శాఖ నూతన అధ్యక్షునిగా కరంటోతు నీలు నాయక్, ఉపాధ్యక్షులుగా పానుగోతు సక్కు నాయక్, నాను నాయక్, మహేష్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా పానుగోతు కిరణ్ కుమార్, కోశాధికారిగా పానుగోతు గణేష్, కార్యదర్శిగా లచ్చు నాయక్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన గ్రామ శాఖ అధ్యక్షుడు నీలు నాయక్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధియంగా పనిచేస్తానన్నారు.

## మహిళల్లో దాగి ఉన్న ప్రతిభ ను వెలికి తీసేందుకు సంక్రాంతి ముగ్గులు దోహదం



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : మహిళల్లో దాగి ఉన్న ప్రతిభ ను వెలికి తీసేందుకు సంక్రాంతి ముగ్గులు దోహదపడతాయని చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘ సభ్యులు అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో "రంగోలి ముగ్గుల పోటీలు" ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహుమతులను స్థానిక ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘ సభ్యులు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు.భగత్ సింగ్ నగర్ ప్రజలకు వారు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టి.లక్ష్మారెడ్డి, సంక్షేమ సంఘం అధ్యక్షులు పచ్చిమట్ల నరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యక్షులు బీసు వెంకటేశం గౌడ్, నారాయణరెడ్డి, మహిళలు శ్యామలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## నూతన కార్యవర్గ సభ్యులు కృషి వంచన లేకుండా సంఘం అభివృద్ధికి పాటుపడాలి

*** కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ లు**

జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : నూతన కార్యవర్గ సభ్యులు కృషి వంచన లేకుండా సంఘం అభివృద్ధికి పాటుపడాలని జగద్గిరిగుట్ట, సూరారం డివిజన్ల కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ లు అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా జగద్గిరిగుట్ట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆదివారం జగద్గిరిగుట్ట కొండపై వెలసిన శ్రీ మార్కండేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వారితో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు బేతి గోపాల్, ఎర్రమాద హరినారాయణ, బిఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ లు ముఖ్య అతిథులుగా హాజరై క్యాలెండర్ ను విడుదల చేశారు.అదే విధంగా నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లవేళల ఐక్యతతో కలిసి ఉండాలని రానున్న రోజుల్లో సంఘం , ఆలయ అభివృద్ధికి ఎల్లవేళల తోడ్పాటును అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పల్లె దత్తాత్రేయ,గూడూరి లక్ష్మీనారాయణ,తోట రాములు,మాదాసు అనంతరాములు,రుస్తుంపేట రవీంద్ర బాబు,ఎల్లయ్యా, గూదే రాజశేఖర్, సంఘం అధ్యక్షుడు మాయకోటి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి ఆకుబత్తి ప్రవీణ్, బోడ రాజు, కూచి రవి, వంగరి విష్ణు,దండే రమేష్,పెండం మహేష్, క్యాషం నాగేష్,పులి రాజు, ఏనుగంటి శ్రీనివాస్, బింగి శ్రీనివాస్,బోడగట్ల రాము, సుధీర్,దత్తు,గుర్రం మల్లేష్,బాలరాజు,పుట్ట శివ శంకర్,బిక్షపతి,అరవ పాండు, బోడ సాయిలు,బ్రహ్మానందం, తదితరులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అన్ని రంగాలలో మహిళలు పోటీ పడుతుండడం సంతోషకరం

*** బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : నేటి సమాజంలో పురుషులకు దీటుగా అన్ని రంగాలలో మహిళలు పోటీ పడుతుండడం సంతోషకరమైన విషయమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ వెన్నెలగడ్డ చెరువు వద్ద గల కట్ట మైసమ్మ గంగమ్మ తల్లి ప్రాంగణంలో జీడిమెట్ల మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం 20వ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేయడంతో పాటు మహిళా మత్స్యకార పారిశ్రామిక సహకార సంఘం సభ్యత్వ నమోదు ధృవపత్రాలను మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఉద్యోగాలలోనే కాకుండా వ్యాపారాలలోనూ, రాజకీయాలలోనూ రాణించినప్పుడే దేశం వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, జిల్లా మత్స్యశాఖ అధికారి పూర్ణిమ, జిల్లా మత్స్య పరిశ్రమల సహకార సంఘం డైరెక్టర్ చిలుకూరి సత్యవతి, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కృష్ణ, మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాల చైర్మన్ నాగరాజు యాదవ్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే నాగేష్, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, సమ్మయ్య నేత, కెపి. వినయ్, ఆటో బలరాం, కాలే గణేష్, శ్రీకాంత్, బాల మల్లేష్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్షలు ప్రశాంతం

### : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టెట్ పరీక్షలు ఆదివారం అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో ప్రశాంతంగా, సజావుగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెషన్-I లో మొత్తం 100 మందికి పరీక్ష కేటాయించగా, 89 మంది హాజరై, 11 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. అలాగే సెషన్-II లో కూడా మొత్తం 100 మందికి పరీక్ష కేటాయించగా, 88 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరై, 12 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు.పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు నియమించిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించడంతో పరీక్షలు ప్రశాంతంగా పూర్తయ్యాయని తెలిపారు.జిల్లా యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ చర్యలు తీసుకోవడం వల్ల టెట్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## నేడు కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ముత్యాల ముగ్గుల పోటీలు



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా డీసీసీ అధ్యక్షురాలు దేవిప్రసన్న తెలిపారు.కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33 డివిజన్ల నుంచి భారీ సంఖ్యలో మహిళలు ఈ పోటీల్లో పాల్గొననున్నారని పేర్కొన్నారు. విజేతలకు రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి - రూ.30,000, రెండో బహుమతి - రూ.25,000, మూడో బహుమతి - రూ.20,000, నాలుగో బహుమతి - రూ.15,000, ఐదో బహుమతి - రూ.10,000, కన్సోలేషన్ బహుమతులు (ఐదుగురికి) - రూ.5,000 ఇవేకాకుండా, పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ఆకర్షణీయమైన బహుమతులు అందజేస్తామని తెలిపారు. పాల్గొనే వారు సొంతంగా ముగ్గులు, రంగులు తెచ్చుకోవాలని, ఒక గంట వ్యవధిలోనే ముగ్గు వేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. విజేతల ఎంపికపై జడ్జీల నిర్ణయమే అంతిమమని స్పష్టం చేశారు.పోటీల ప్రారంభ సమయానికి ముందు వరకు పేర్ల నమోదు చేసుకునే అవకాశం ఉందని, వివరాల కోసం సంబంధిత నెంబర్లను సంప్రదించాలని సూచించారు.ఈ పాత్రికేయ సమావేశంలో ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్లు ఎండి రజాక్, పితాంబరం, రైల్వే బోర్డు సభ్యుడు వై. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ రాంబాబు, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షుడు కరీం పాషా, ఓబీసీ నాయకుడు వెంకట్ యాదవ్, మహిళా నాయకురాళ్లు ఆకునూరి సుప్రియ, హైమావతి, రమాదేవి, పుష్పలత, అమడగాని రాజకుమారి, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: వడ్డే ఓబన్న జయంతిని ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వడ్డే ఓబన్న జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. నరసింహారెడ్డికి ముఖ్య అనుచరుడిగా తన నాయకుడిని, ఆయన కుటుంబాన్ని కాపాడటంలోనూ ప్రధాన పాత్ర పోషించారని చెప్పారు. అయితే చరిత్రలో ఆయన పాత్రను తక్కువగా చూపడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో బీసీ కమ్యూనిటీ సంఘ నాయకులు పి. వెంకటేశ్వర్లు, టి. దుర్గారావు, బి. కనకరాజు, పి. శ్రావణ్ కుమార్, కొదుమూరి సత్యనారాయణ తదితరులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పి. విజయలక్ష్మీ, కన్వీనర్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నిర్వహించారు.

## శ్రీశైలం ఘాట్ రోడ్‌లో ఆగిపోయిన ఇసుక లారీ.. రాకపోకలకు అంతరాయం

దోర్నాల: శ్రీశైలం ఘాట్ రోడ్‌లో ఇసుక లారీ ఆగిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. మార్కాపురం జిల్లా దోర్నాల మండలం శ్రీశైలం ఘాట్ రోడ్‌లోని చింతల సమీపంలో లారీ మరమ్మతులకు గురైంది. దీంతో దోర్నాల నుంచి శ్రీశైలానికి రాకపోకలు స్తంభించాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. నిలిచిపోయిన లారీని పక్కకు మళ్లించారు. అనంతరం వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

*** గ్రామ సర్పంచ్ గంగాపురం వసంత నాగేష్ గౌడ్**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామానికి చెందిన భావండ్లపల్లి దేవయ్యకు మంజూరైన రూ.74వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ సర్పంచ్ గంగాపురం వసంత నాగేష్ గౌడ్ ఆదివారం అందజేశారు. దేవయ్య ఇటీవల అనారోగ్యానికి చికిత్స చేసుకోవడంతో, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధి చెక్కు మంజూరైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాలమాకుల నర్సింహ్మా, పాలమాకుల యాదయ్య, తడక ఆంజనేయులు, కోడెం రాములు, చిన్నం బీరయ్య, పబ్బు మహేష్, పోలమాకుల అశోక్, ఇట్టగోని దానయ్య, పబ్బతి అంజయ్య, కడారి బిక్షపతి, భావండ్లపల్లి రాజు, చౌట లింగస్వామి, పబ్బతి వెంకటేష్, భావన్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవస్థలను పట్టించుకోని ప్రభుత్వాలు ఎరుపుల మహేష్



మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి: ప్రజల అవస్థలను పట్టించుకోకుండా ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని జిహెచ్ఎంసి 12వ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎరుపుల మహేష్ మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం చెంగిచెర్ల బీఎంఆర్ స్కూల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ వరంగల్ హైవే నుండి చర్లపల్లి వరకు వెళ్లే ప్రధాన రహదారి (చెంగిచెర్ల మెయిన్ రోడ్ )గత 5,6 సంవత్సరాల నుండి రోడు వెడల్పు పనులు మధ్యలోనే నిలిచిపోయాయని చెంగిచెర్ల మెయిన్ రోడ్ అస్తవ్యస్తం కావడంతో ప్రజలు,కాలనీ వాసులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పట్టించుకోని రోడ్డు వెడల్పు పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కూడా పట్టించుకున్న పాపాన పోలేదు అని అన్నారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శి పద్మ రెడ్డి , మాజీ కార్పొరేటర్ సామల పవన్ రెడ్డి , బోడుప్పల్ డివిజన్ అధ్యక్షులు తలారి రవి , ప్రధాన కార్యదర్శి సిలివేరు శంకర్ , బిజెపి నాయకులు తుప్పత్ ఆనంద్ , కాంత రెడ్డి , కిషోర్ , చంద్రశేఖర్ , రాజుగారు, సంధ్యా రెడ్డి , మధుసూదన్ , కలకొండ సత్యం , నవీన్ ఐలయ్య పాల్గొనడం జరిగింది.

## గాంధీనగర్ లో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు




జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : స్వాతంత్ర సేనాని ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి సైన్యధ్యక్షుడు వడ్డే ఓబన్న జయంతి ఆదివారం గాంధీ నగర్ లో ఘనంగా నిర్వహించారు. జాతీయ ఒడ్డెర సంఘం నాయకులు మంజల హనుమయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు జల్దా లక్ష్మి నాథ్ పాల్గోని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారి నియంత్రత్వ పోకడలను ఎదురించిన యోధుడు వడ్డే ఓబన్న అని కీర్తించారు.ఈ కార్యక్రమం లో నాయకులు అబ్దుల్ ఖాదర్, శ్రీనివాస్,శ్యామ్, తిమ్మయ్య,అంజి, విజయ్, మైసయ్యా,తోకల శ్రీను, రాము, శ్రీధర్,నాగరాజ్, వెంకటేష్, ఆనంద్, అప్పారావు పాల్గొన్నారు..

# సంక్రాంతికి ఊర్లకు వెళ్తే ఇల్లు భద్రం

- **పోలీసుల సూచనలు తప్పక పాటించండి**
- **ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్. గణేష్**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: సంక్రాంతి పండుగకు ఊర్లకు, స్వస్థలాలకు వెళ్లేవారు ఇల్లు భద్రమని ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్. గణేష్ సూచించారు. ఊర్లకు వెళ్లే పోలీసుల సూచనలను తప్పక పాటించాలన్నారు. పండుగ సమయంలో పాఠశాలలకు సెలవులు ఉన్నందున ప్రజలు తమ పిల్లలతో కలిసి స్వస్థలకువెళ్ళినప్పుడు ఇంట్లో దొంగలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఊర్లకు వెళ్తున్న ప్రజలు మీ ఇంటికి తాళం వేసుకొని, తాళం వేసిన విషయం కనబడకుండా డోర్ కర్టెన్ వేసుకోవాలని సూచించారు. ఇంటి ముందు, వెనకాల లైట్లు వేసి ఉంచాలన్నారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఇంటికి సీసీ కెమెరాలు అమర్చుకోవాలని తెలిపారు. ఇంట్లో గల విలువైన వస్తువులు బంగారం, డబ్బులు బీరువాలో దాచి ఉంచకుండా బ్యాంకు లాఖరులో భద్రపరచుకోవాలని, లేకపోతే వెంట తీసుకుని వెళ్లాలన్నారు. ఊరికి వెళ్తున్న విషయం స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి వెళ్లాలని, దీనివలన ఇంటిపై పోలీసు వారు ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. కాలనీలోకి అపరిచితులు, కొత్త వ్యక్తులు




తారసపడినప్పుడు వెంటనే 100కు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. ముఖ్యంగా ఒంటరిగా ఉన్న మహిళలను చూసి అపరిచిత వ్యక్తులు వారితో మాట్లాడి ఏదైనా ఇంటి అడ్రస్, ఎవరి వివరాలైన అడిగి మీరు వారితో మాట్లాడుతున్న క్రమంలో ఆదమర్చి ఉన్నప్పుడు మెడలోని బంగారం ఎత్తుకుపోయే అవకాశం ఉందని, కొత్త వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల ప్రజలకు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు.



## మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ముందుండాలి

*** మున్నూరు కాపు మండల అధ్యక్షుడు మెంగని రాజు**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ముందుండాలని మున్నూరు కాపు మండల అధ్యక్షుడు మెంగని రాజు అన్నారు. ముస్తాబాద్ మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులుగా గెలిచిన మున్నూరు కాపు కులస్తులు మొర్రాయిపల్లె సర్పంచ్ మెంగని శ్రీనివాస్, ముస్తాబాద్ వరుస సంధ్య, బండి సుమలత, పోతుగల్ ఆది శేకర్, ఆవునూరు బందేల నరసయ్య, మద్దికుంట బత్తుల దేవేందర్, చీకోడు బాధ నరేష్లను ముస్తాబాద్ పట్టణం కేంద్రంలో మున్నూరు కాపు మండల అధ్యక్షుడు మెంగని రాజు అధ్యక్షతన ఆదివారం ఘనంగా సన్మానించారు. అదేవిధంగా జర్నలిస్టులు మేకర్తి శ్రీనివాస్, దబ్బెడ రమేష్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులు రాజకీయంగా మరింత ఎదగాలని అన్నారు. వచ్చే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసి, మున్నూరు కాపులు సత్తా చాటాలని, అధిక మెజార్టీతో గెలవాలని ఆకాంక్షించారు. కుల బాంధవులు అందరూ కలిసికట్టుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు సభ్యులు బొప్ప నరసన్న. అల్లం లక్ష్మణ్, కుక్కల దేవేందర్, శీలం స్వామి, మేంగని మనోహర్, జిల్లెల్ల మల్లేశం, తోట ధర్మేందర్, వరద దినేష్, లక్ష్మినారాయణ, రాజ్యం, మరిపల్లి మధు, సుధాకర్, వరి లక్ష్మణ్, బాలయ్య, నాగరాజు, మెంగని రాజు, దేవేందర్ తదితరులున్నారు.



## సిపిఐ 100వసంతాల ముగింపు సభను జయప్రదం చేయాలి

**: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: సిపిఐ 100సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈ నెల 18న ఖమ్మం నగరంలో 5లక్షల మందితో నిర్వహించే భారీ బహిరంగ సభకు అన్నివర్గాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ జనవరి 18న ఖమ్మం నగరంలో పెద్ద ఎత్తున అఖిలభారత స్థాయి 100సంవత్సరాల ముగింపు ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, ఈ సభ విజయవంతం కోసం ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మూడు బస్సు జాతాలు నిర్వహించి విస్తృత ప్రచారం నిర్వహించామన్నారు. ఈ బహిరంగసభకు 40దేశాల ప్రతినిధులు హాజరవుతారన్నారు. వంద సంవత్సరాల త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అన్నారు. బ్రిటిష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా సాగిన భారత స్వాతంత్రోద్యమంలో అనేక నిషేధాజ్ఞలు ఎదుర్కొని స్వాతంత్రం మా జన్మహక్కని అనేకమంది వీరులను దేశం కోసం అర్పించారన్నారు. సిపిఐ పార్టీ ఈ దేశంలో ప్రజా ఉద్యమాలలో అనేక త్యాగాలు చేసిందన్నారు. పేద ప్రజల హక్కుల కొరకై వారి గొంతుగా నిలబడ్డ సిపిఐ పార్టీ ఈ దేశంలో అట్టడుగు వర్గాల ప్రజల తరపున, దోపిడి, పెట్టుబడిదారుల వర్గాల ప్రయోజనం చేకూర్చే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించిందన్నారు. ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు ఎంతోమంది రక్తతర్పణతో ఎన్నో విజయాలు సాధించి, భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందన్నారు. ఈ తరుణంలో నిర్వహించే సిపిఐ 100సంవత్సరాల ముగింపు ఉత్సవాలకు ప్రజలు, శ్రేయోభిలాషులు అన్ని వర్గాల వారు సహకరించి విజయవంతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు దుబ్బాక భాస్కర్, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, పిల్లి శంకర్, టంగుటూరు రాములు, బద్దుల సుదాకర్, దాసరి మనోహర్ పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలు




ఉప్పల్, (ప్రజాస్ఫూర్తి) : ఉప్పల్ డిపో , బోడుప్పల్ సమీపంలో ఉన్న శ్రీ చైతన్య ఈటెక్నో స్కూల్, శ్రీ చైతన్య ఒలింపియాడ్ స్కూల్ , శ్రీ చైతన్య ప్రైమ్ స్కూల్ ప్రాంగణాలల్లో సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల సంప్రదాయ దుస్తులు ధరించి సంక్రాంతి ప్రత్యేకతను ప్రతిబింబించారు. పాఠశాల ప్రాంగణాన్ని విద్యార్థులు , ఉపాధ్యాయులు కలిసి రూపొందించిన వివిధ రంగుల ముగ్గులు (రంగవల్లులు), పుష్పాల అలంకరణలు, గ్రామీణ వాతావరణాన్ని తలపించే అలంకరణలతో సుందరంగా ముస్తాబు చేశారు. ఈ వేడుకలకు ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి, డైరెక్టర్ సామ సాయి అభిషేక్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సామ శోభా రాణి లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులతో కలిసి వేడుకల్లో పాల్గొని ముగ్గులను పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత, రైతుల కృషి విలువ, ప్రకృతి పట్ల కృతజ్ఞత, భారతీయ సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించారు.ఉపాధ్యాయులు , విద్యార్థుల సమన్వయంతో ఈ వేడుకలు విజయవంతంగా ముగిసినట్లు యాజమాన్యం అభినందించింది. ఆనందం, ఐక్యత సంస్కృతిపై గౌరవాన్ని ప్రతిబింబిస్తూ సంక్రాంతి వేడుకలు సంతోషకరంగా ముగిశాయి

## వడ్డె ఓబన్న జీవితం భావి తరాలకు స్ఫూర్తి దాయకం

*** జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్**



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : వడ్డె ఓబన్న జీవితం భావి తరాలకు స్ఫూర్తిదాయకమని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్లో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ లు పాల్గొని వడ్డె ఓబన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు ఈ వెంకటేష్, ఆర్ గిరిబాబు, చిన్న హనుమంతు, మంజలమ్మయ్య, తిమ్మయ్య, చందు, వడ్డెర కుల బంధువులు పాల్గొన్నారు.

## నేడు స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాలు,

జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాల సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ జీడిమెట్ల (హైదరాబాద్) మల్లారెడ్డి ఆసుపత్రి వారి సహకారంతో సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.30 వరకు 20 వ రక్త దాన శిబిరం , ఉచిత ఆరోగ్య శిబిరం గాంధీనగర్ లోని మహాత్మా గాంధీ కమ్యూనిటీ హాల్ లో జరగనున్నట్లు స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జల్దా లక్ష్మీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అసభ్యకరమైన చర్యలకు పాల్పడిన వ్యక్తి అరెస్టు

మల్కాజ్ గిరి, (ప్రజాస్ఫూర్తి) : అక్రమంగా దేవాలయ ప్రాంగణంలోకి ప్రవేశించి, విగ్రహం ముందు అసభ్యకరమైన చర్యలకు పాల్పడిన ఓ వ్యక్తిని నెరెడ్మెట్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కర్ణాటక రాష్ట్రం, బీదర్, హుగేరి ప్రాంతానికి చెందిన అల్తాఫ్ (26) శనివారం నెరెడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కట్ట మైసమ్మ దేవాలయంలోకి అక్రమంగా ప్రవేశించి, మత విశ్వాసాలను అవమానించినందుకు గాను, నెరెడ్మెట్ పోలీస్ స్టేషన్ బిఎన్ఎస్ కింద నమోదైన కేసులో నిందితుడిని పట్టుకుని అరెస్ట్ చేశారు. న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్కు పంపారు. పోలీసులు నిందితుడి పూర్వాపరాలు , గత చరిత్రను ధృవీకరిస్తున్నారు, చట్ట ప్రకారం కఠినంగా తదుపరి చర్యలు ప్రారంభించబడతాయి. సామాన్య ప్రజలు సోషల్ మీడియా లేదా ఇతర మార్గాల ద్వారా వచ్చే పుకార్లు లేదా ధృవీకరించని సమాచారాన్ని నమ్మవద్దని లేదా ప్రచారం చేయవద్దని పోలీసులు తెలిపారు. పౌరులు పోలీసులు విడుదల చేసిన అధికారిక సమాచారంపై మాత్రమే ఆధారపడాలని , దర్యాప్తునకు సహకరించాలని కోరారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి చేసే ఏ ప్రయత్నమైనా అనవసరమైన భయాందోళనలకు ,శాంతిభద్రతలకు భంగం కలిగించవచ్చునని, ప్రజలందరూ శాంతిని, ప్రశాంతతను మత సామరస్యాన్ని కాపాడాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రకృతి సేవకులు మొక్కల రాజశేఖర్, నైనిక రజువాలకు నాట్యరత్న సేవా పురస్కారం

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థలైన తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రచయిత, ఉషోదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ ధనాశి ఉషారాణి నేతృత్వంలో భద్రాచలంలోని కమ్మ సత్రంలో ఆదివారం జానపద సంక్రాంతి నృత్య సంబరాలు, జాతీయ తెలుగు భాష కవి సమ్మేళనం, సినీ సంగీత విభావరి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాళ్లూరి ట్రస్ట్ అధ్యక్షులు తాళ్లూరి పంచాక్షరయ్య, మాజీ రోటరీ గవర్నర్ డాక్టర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి, సామాజిక సేవకులు పాకాల దుర్గాప్రసాద్, పి. దేశప్ప, గ్రీన్ భద్రాద్రి గౌరవ అధ్యక్షులు డాక్టర్ గొల్ల భూపతిరావు, రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ సిద్దులు, న్యాయవాది డాక్టర్ ఎస్.జగదీశ్వర్ రావు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి.డి.ఎస్.ప్రసాద్, ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య, సూర్యనారాయణ యోగిలు హాజరయ్యారు. రాంప్రసాద్ రెడ్డి, కొమ్మగిరి వెంకటేశ్వర్లు, వెంకన్న, కొట్టూరి నుర్వి రాజశేఖర్, గంగాధర వీరయ్య, రఫి, దగ్గుపాటి విజయ్ గోపాల్ శర్మ, డాక్టర్ గోళ్ల శంకర్‌రావు, గూడె తులసీదాస్, మెలోడీ సింగర్ జె.ఆర్.మూర్తి, గజల్ కవి రాజేష్, నాట్య గురువు ఎల్.జయ మాధురిలకు విశిష్ట సేవారత్న పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా ప్రకృతి పరిరక్షణలో విశేష సేవలందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు, 114వ



'మన్ కీ బాత్' కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ చేత ప్రశంసలు పొందిన సింగరేణియన్ మొక్కల రాజశేఖర్‌కు నాట్యరత్న సేవా పురస్కారం అందజేశారు. ఆయన చేస్తున్న నిరంతర మొక్కల నాటకం, పర్యావరణ అవగాహన కార్యక్రమాలను వక్తలు ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రకృతి హరిత దీక్ష సభ్యురాలు నైనిక రజువాకు కూడా నాట్యరత్న సేవా పురస్కారం ప్రదానం చేశారు. మొక్కల రాజశేఖర్ ఆధ్వర్యంలో వేదికపై ఉన్న ముఖ్య అతిథులకు నైనిక రజువా చేతుల మీదుగా పచ్చని మొక్కలు అందజేసి, ప్రకృతి పరిరక్షణ సందేశాన్ని చాటి చెప్పారు. ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు, కళాకారులు, పర్యావరణ ప్రేమికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## చైనా మాంజా చుట్టుకుని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు తీవ్రగాయాలు

హైదరాబాద్: చైనా మాంజా చుట్టుకుని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గచ్చిబౌలి నుంచి హఫీజ్‌పేటకు బైక్‌పై వెళ్తుండగా చైనా మాంజా చుట్టుకోవడంతో చైతన్య చేయి తెగింది. తీవ్రంగా గాయపడిన చైతన్యను స్థానికులు మాదాపూర్ ఆసుపత్రికి తరలించారు. చైనా మాంజా వినియోగంపై నిషేధం ఉన్నప్పటికీ అవగాహన లేక కొందరు వినియోగిస్తుండటంతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. పతంగులు ఎగురవేసే సమయంలో మాంజా తెగి గాలిలో వేలాడుతున్నాయి. దీంతో వాహనాలపై ప్రయాణించేవారికి చుట్టుకొని తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.



## వీబీజీ రామ్‌జీ పథకానికి రాష్ట్రాలు నిధులిస్తే తప్పేంటి?

**: రామ్‌చందర్‌రావు**

హైదరాబాద్: వికసిత భారత్ తమ లక్ష్యమని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వీబీజీ రామ్‌జీ చట్టంపై ఆదివారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో పాల్గొని మాట్లాడారు. వీబీజీ రామ్‌జీ అనేది తమ స్వప్నమని చెప్పారు. "దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధాని మోదీ అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారు. వాటిలో భాగంగానే వీబీజీ రామ్‌జీ పథకాన్ని తీసుకొచ్చారు. అవినీతిని అరికట్టేందుకు పారదర్శకత తీసుకొచ్చేందుకే ఈ కొత్త చట్టం. కానీ, అవినీతి చేసేందుకే కాంగ్రెస్ ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తోంది. భాజపా తీసుకొచ్చే ప్రతి పథకాన్ని



వ్యతిరేకించడం రాహుల్ గాంధీకి పరిపాటిగా మారింది. రాష్ట్రాలు భాగస్వామ్యం అయినప్పుడే బాధ్యత పెరుగుతుంది. వీబీజీ రామ్‌జీ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఇస్తే తప్పేంటి? మోదీకి మంచి పేరు వస్తుందన్న ఉద్దేశంతోనే ఈ చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తుంది. గ్రామ గ్రామాన తిరిగి కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి"అని పార్టీ శ్రేణులకు రామ్‌చందర్‌రావు పిలుపునిచ్చారు.

## అత్యాధునిక పద్ధతిలో ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ తవ్వకాలు

**: మంత్రి ఉత్తమ్**

హైదరాబాద్: ఎస్‌ఎల్‌బీసీ పనుల పురోగతిపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇంజనీర్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్, ఇంజనీర్లతో మంత్రి సమావేశమై పనుల పురోగతిపై చర్చించారు. యుద్ధ ప్రాతిపదికన పునఃప్రారంభ పనులు చేపట్టాలని ఆదేశించారు. సొరంగం తవ్వడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించనున్నట్లు మంత్రి తెలిపారు. తొలగించిన టీబీఎం స్థానంలో అత్యాధునిక పద్ధతిలో టన్నెల్ తవ్వకాలు జరపనున్నారు. మిగిలిన సొరంగ మార్గం 9.8 కిలోమీటర్ల





పరిస్థితులపై సమాచారం అందించే ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే పూర్తయినట్టు అధికారులు మంత్రికి వివరించారు. భూగర్భ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసే విధంగా సపోర్ట్ సిస్టం కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రపంచంలోనే అతి పొడవైన సొరంగ మార్గం ఎస్‌ఎల్‌బీసీని పూర్తిచేయడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని ఉత్తమ్ వివరించారు. సొరంగ మార్గం పనుల్లో క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందికి 25శాతం అదనపు జీతాలు ఉంటాయని తెలిపారు. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలన వల్లే ఎస్‌ఎల్‌బీసీ పనుల్లో ఆలస్యం జరిగిందన్న మంత్రి.. ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండను సస్యశ్యామలం చేయడమే కాకుండా, ఫ్లోరోసిస్‌ను శాశ్వతంగా లేకుండా చేస్తామని ప్రకటించారు.

## విద్యుత్ వినియోగదారులకు డిప్యూటీ సీఎం భట్టి లేఖలు

హైదరాబాద్: రాష్ట్రంలోని సుమారు 83 లక్షల మంది విద్యుత్ వినియోగదారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లేఖలు రాశారు. వాటిని విద్యుత్ అధికారులు స్వయంగా వెళ్లి వినియోగదారులకు అందజేస్తున్నారు. భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు.. విద్యుత్ వినియోగదారులతో ప్రత్యక్ష సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి.



అందులో భాగంగా నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు, డిప్యూటీ సీఎం సందేశంతో కూడిన లేఖలను గృహజ్యోతి లబ్ధిదారులు, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు అందజేస్తున్నారు. వినియోగదారుడి పేరు, సర్వీస్ కనెక్షన్ నంబర్‌తో వ్యక్తిగతంగా ప్రస్తావిస్తూ రాసిన ఈ లేఖలను దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులు స్వయంగా వినియోగదారుల ఇళ్లకు వెళ్లి అందజేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 52,82,498 మంది గృహజ్యోతి లబ్ధిదారులు, 30,03,813 మంది వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు ఈ లేఖలు ఇవ్వనున్నట్టు అధికారులు తెలిపారు.



## యాదాద్రిలో భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట : సంక్రాంతి సెలవుల నేపథ్యంలో యాదగిరి గుట్ట పుణ్యక్షేత్రానికి భక్తులు పోటెత్తారు. రాష్ట్రంలోని పలు జిల్లాలు, ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో యాద్రాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో రద్దీ నెలకొంది. ఈ సందర్భంగా భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ప్రసాదాల కొనుగోలు క్యూలైన్ల వద్ద భక్తులు బారులు తీరారు. కల్యాణ కట్ట, పుష్కరిణి, ఆలయ పరిసరాలు, యాత్రికుల వాహనాలతో పార్కింగ్ స్థలాలు కిక్కిరిసిపోయాయి.



## సికింద్రాబాద్‌ను ముక్కలు చేస్తే సహించం: తలసాని

హైదరాబాద్: సికింద్రాబాద్ కార్పొరేషన్ కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. డీలిమిటేషన్ పేరుతో సికింద్రాబాద్‌ను ముక్కలు చేస్తే సహించేది లేదని.. కార్పొరేషన్‌తో పాటు జిల్లాను కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. "ఈ నెల 17న నల్లబ్యాడ్జీలతో నిరసన తెలపాలని నిర్ణయించాం. సికింద్రాబాద్‌లో రైల్‌రోకో, బంద్‌లు నిర్వహిస్తాం. నిరవధిక దీక్షలు, అవసరమైతే ఆమరణ దీక్ష చేస్తాం. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బకొట్టే కుట్ర జరుగుతోంది. జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజన తప్పుల తడకగా ఉంది. మేయర్‌కి కూడా తెలియకుండా డివిజన్లు విభజించారు" అని తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.



## వనదేవతల వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్నాం : భట్టి విక్రమార్క

తాడ్వాయి: మేడారం మహాజాతరను విజయవంతంగా నిర్వహించి, వనదేవతలు సమ్మక్క, సారలమ్మ వైభవాన్ని ప్రపంచానికి చాటుతామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పేర్కొన్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లు, గద్దెల పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి మేడారం సందర్శించారు. స్థానిక హరిత హోటల్‌లో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.



## శాఖ ఒకరిది.. పెత్తనం మరొకరిది: హరీశ్‌రావు

హైదరాబాద్: సినిమా టికెట్ల ధరల పెంపుపై హైకోర్టు మొట్టికాయలు వేసినా సర్కారు తీరు మారలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. థియేటర్లలో కంటే సచివాలయంలోనే సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా నడుస్తోందని వ్యాఖ్యానించారు. సినిమాటోగ్రఫీ



మంత్రికి తెలియకుండానే ధరల పెంపు జీవో ఇచ్చారని హరీశ్‌రావు విమర్శించారు. శాఖ ఒకరిది.. పెత్తనం మరొకరిదని ఎద్దేవా చేశారు. నచ్చిన వారి సినిమాల టికెట్ల ధరల పెంపునకు అనుమతి ఇస్తారా? అని ప్రశ్నించారు.

# కుమార్తె పుట్టడానికి కొన్నిగంటల ముందే.. సైనికుడు మృత్యుఒడిలోకి!

సతారా: మహారాష్ట్రలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. పితృత్వ సెలవులపై స్వస్థలానికి వచ్చిన ఓ సైనికుడు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అయితే, కూతురు పుట్టడానికి కొన్ని గంటల ముందే ఆయన మృత్యుఒడిలోకి చేరడం కుటుంబంతోపాటు గ్రామంలోని ప్రతిఒక్కరినీ తీవ్రంగా కలచివేసింది. వివరాల్లోకి వెళ్తే.. సతారాలోని పర్లీకి చెందిన ప్రమోద్ జాదవ్ సైన్యంలో సేవలందిస్తున్నారు. ఏడాది క్రితమే వివాహమైంది. భార్య గర్భిణీ. డెలివరీ కోసం ఆమెను ఇటీవల స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు. పితృత్వ సెలవులపై స్వస్థలానికి వచ్చిన ప్రమోద్.. శుక్రవారం రాత్రి బైక్‌పై వెళ్తూ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయారు. కొన్ని గంటలకే (మరుసటి రోజు ఉదయం) ఆయన సతీమణి ఓ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. చిన్నారిని చూడకముందే తండ్రి కన్నుమూయడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.



ప్రమోద్ అంత్యక్రియలు ఆదివారం సైనిక లాంఛనాలతో నిర్వహించారు. భర్త కడచూపు కోసం ప్రమోద్ భార్యను, శిశువును ఘటనా స్థలానికి తీసుకువచ్చారు. ఆ హృదయవిదారక సన్నివేశం ప్రతిఒక్కర్నీ కంటతడి పెట్టించింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## సీఎం కుర్చీ కోసం ఘర్షణల్లేవు: సిద్ధరామయ్య

బెంగళూరు: కర్ణాటకలో సీఎం కుర్చీ కోసం ఘర్షణలు జరుగుతున్నాయంటూ వస్తోన్న వార్తలపై సీఎం సిద్ధరామయ్య స్పందించారు. అనవసర ప్రశ్నలు అడుగుతున్నారని ఆయన విలేకర్లపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌లో సీఎం కుర్చీకోసం ఘర్షణలు జరుగుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను ఖండించారు. విద్వేష ప్రసంగాల నిరోధక బిల్లుపై గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్‌తో చర్చించనున్నట్టు వెల్లడించారు. ఈ బిల్లు అంశం తనకు, డీకే శివకుమార్ మధ్య చిచ్చురేపిందనడం అవాస్తవమన్నారు. శాసనసభలో బిల్లు ఆమోదం పొందిందని, గవర్నర్ బిల్లును ఆమోదించవచ్చు లేదా వెనక్కు పంపవచ్చు అని పేర్కొన్నారు. అల్లర్ల ఘటనపై బళ్లారి నుంచి బెంగళూరు వరకు పాదయాత్ర చేస్తామన్న భాజపా ప్రకటనపై ఎవరు వద్దన్నారని ప్రశ్నించారు.



గతంలో తాము చేసిన పాదయాత్రకు బలమైన కారణం ఉందన్నారు. రాష్ట్రంలో బొగ్గు గనుల అక్రమ తవ్వకంపై 2010లో కాంగ్రెస్ తరఫున 320 కిలోమీటర్లు పాదయాత్ర చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీని ఫలితంగా 2013లో కాంగ్రెస్ మెజారిటీతో గెలిచిందన్నారు.

## ఆరు పదుల వయసులో మహిళామణుల భరతనాట్యం


త్రిస్సూర్: వారందరి వయసు 60ఏళ్లపైనే. వారిలో కొందరు గృహిణులు, మరికొందరు ఉద్యోగ విరమణ చేసినవారే. వయసు మీదపడటంతో కొందరు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. అయినప్పటికీ వారిలో అభిరుచులు ఏమాత్రం తగ్గలేదు. ఆరు పదుల్లోనూ శాస్త్రీయ నృత్యాన్ని సాధన చేస్తూ వేదికపై ప్రదర్శించడం విశేషం. కేరళ త్రిస్సూర్‌లోని కుట్టనెల్లూర్ హిల్స్ గార్డెన్‌కు చెందిన ఓ పది మంది మహిళలు.. కొంతకాలం క్రితం జానపద నృత్యం 'తిరువతిరకళి'ని ప్రదర్శించారు. అయితే, అదే సమయంలో భరతనాట్యం ఎందుకు నేర్చుకోకూడదని వారి శిక్షకురాలు, నృత్యకళాకారిణి ఆర్‌ఎల్‌వీ సౌమ్య సుజీత్ చేసిన సూచన వారిలో ఆలోచనలో



పడేసింది. తొలుత వెనుకంజ వేసినప్పటికీ.. సౌమ్య ప్రోత్సాహంతో భరతనాట్యంలో ఓనమాలు నేర్చుకున్నారు. ఆమె సారథ్యంలోనే కొవిడ్ 19 సమయంలో ప్రారంభించి మూడేళ్లపాటు సాధన చేసి ప్రావీణ్యం సంపాదించారు. ఇటీవల స్థానికంగా నిర్వహించిన కార్యక్రమంలో మనవళ్లు, మనవరాళ్ల సహా కుటుంబ సభ్యుల ముందు ప్రదర్శన ఇచ్చి ఆకట్టుకున్నారు.

## ఏదో ఒక రోజు కేరళలో అధికారంలోకి వస్తాం: అమిత్ షా

ఏదో ఒక రోజు భాజపాకు చెందిన నేత కేరళకు సీఎం అవుతారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తంచేశారు. భాజపాకు తిరువనంతపురం కీలక మైలురాయని అభివర్ణించారు. ఇటీవల తిరువనంతపురం నగరపాలక ఎన్నికల్లో 50 స్థానాలతో భాజపా విజయభేరి మోగించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అక్కడ ప్రతినిధులను కలిసి.. కేరళ అభివృద్ధికి తమ పార్టీ అమలు చేయబోయే భవిష్యత్తు ప్రణాళికలపై షా ప్రసంగించారు. "ఈ విజయంతో మన లక్ష్య సాధనకు ఓ ముందడుగు



పడింది. మన పార్టీకి చెందిన వ్యక్తి ఏదో ఒక రోజు సీఎం అవ్వడం ఖాయం. కేరళను పూర్తిగా అభివృద్ధి చేయడంతో పాటు జాతి వ్యతిరేకుల నుంచి రాష్ట్రాన్ని కాపాడటం ఎన్డీయే నేతృత్వంలోనే జరుగుతుంది. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడం ప్రధాని మోదీ ఆశయం. అది కేరళ అభివృద్ధితోనే సాధ్యమవుతుంది' అని అమిత్ షా ఉద్ఘాటించారు. అలానే ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టుల ప్రాబల్యం తగ్గుతోందని, మరోవైపు దేశంలో కాంగ్రెస్ కూడా కనుమరుగవుతోందన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ఎదురుదెబ్బ తగిలింది. 101 వార్డుల్లో ఎల్డీఎఫ్ 29 గెలవగా, భాజపా నేతృత్వంలోని ఎన్డీయే 50 స్థానాల్లో విజయం సాధించింది.

## స్టీల్, ప్రీకాస్ట్ నిర్మాణాలతో కాలుష్యానికి అడ్డుకట్ట! - పీయూష్

భవన నిర్మాణ సమయంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రీకాస్ట్, స్టీల్ నిర్మాణ పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. నిర్మాణ సమయంలో వెలువడే దుమ్ము కాలుష్యానికి దారితీస్తుందన్నారు. వీటిని నగరం బయటకు తరలించాల్సిన అవసరం ఉందన్నారు. "ప్రపంచవ్యాప్తంగా ఆర్‌సీ మిక్సర్లు కనిపించవు. స్టీల్, ప్రీకాస్ట్ నిర్మాణాలే ఉంటాయి. కానీ, కొంచెం ఖరీదు ఎక్కువ. వీటికి ఏమైనా రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వగలమా అని మహారాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించాలని అనుకుంటున్నా" అని గోయల్ పేర్కొన్నారు. వీటిపై ఆంక్షలు విధించడానికి బదులు.. ఈ పద్ధతులను అవలంబించేందుకు బిల్డర్లను ప్రోత్సహించాలన్నారు. పీయూష్ నార్త్



ముంబయి లోక్‌సభ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే.

## శిండే.. ఉద్ధవ్.. ఎవరితో పనిచేయడం సులభమంటే..

**: ఫడణవీస్**


మహారాష్ట్ర మాజీ సీఎంలు ఉద్ధవ్ ఠాక్రే, ఏక్‌నాథ్ శిండేలపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇద్దరు నేతలతో కలిసి పనిచేసిన అనుభవంపై ఓ వార్తాసంస్థ కార్యక్రమంలో మాట్లాడారు. శిండేను హ్యాండిల్ చేయడం సులభమని చెప్పారు. ఠాక్రేతో కలిసి పనిచేయడం చాలా కష్టమని పేర్కొన్నారు. మరోవైపు.. రాష్ట్రంలోని అధికార కూటమిలో అంతర్గత కలహాల వాదనలను తోసిపుచ్చారు. "శిందేతో కలిసి పనిచేయడం సులభం. ఎందుకంటే.. ఆయన ఎమోషనల్ వ్యక్తి. నాదీ అదే తరహా మనస్తత్వం. కాబట్టి.. ఇద్దరి మధ్య సమన్వయం చక్కగా కుదిరింది. ఆయనలోని భావోద్వేగ కోణాన్ని అర్థం చేసుకుంటే.. వ్యవహరించడం సులభం. కానీ, నేను ఆయన కంటే ఎక్కువ ప్రాక్టికల్. ఉద్ధవ్ ఠాక్రే విషయానికొస్తే.. ఆయన్ను అస్సలు అంచనా వేయలేం. ఠాక్రేను అర్థం చేసుకునేందుకు ప్రత్యేకంగా ఒక పరిశోధకుడిని నియమించాల్సి ఉంటుంది. కాబట్టి.. ఆయనతో వ్యవహరించడం కష్టం" అని ఫడణవీస్ వ్యాఖ్యానించారు. మహారాష్ట్రలో తమ కూటమి స్థిరంగా కొనసాగుతోందని



ఫడణవీస్ చెప్పారు. "ఐదేళ్ల పాటు కలిసే ఉంటాం. ఉపముఖ్యమంత్రి, శివసేన చీఫ్ ఏక్‌నాథ్ శిందే తన మనవడిని కలిసేందుకు తరచూ దిల్లీ వెళ్తుంటారు. ఈ పర్యటనలను కూటమిలో సమస్యలకు సంకేతాలుగా అన్వయిస్తున్నారు. ఆయన దిల్లీకి వెళ్లి భాజపా నేతలతోనూ భేటీ అవుతున్నారు. వేరే ఇతర పార్టీ నాయకులను కలిస్తే.. అదీ ఆందోళన చెందాల్సిన విషయం" అని అన్నారు. 2014లో భాజపా, అప్పటి శివసేన కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఫడణవీస్ ముఖ్యమంత్రిగా, ఉద్ధవ్ శివసేన కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉన్నారు. శివసేన చీలిక అనంతరం ఏర్పడిన శిందేసారథ్యంలోని కూటమి ప్రభుత్వంలో ఫడణవీస్ ఉపముఖ్యమంత్రిగా పనిచేశారు.

## ఫోన్, ఇంటర్నెట్ వాడని అజిత్ ఢోబాల్.. ఎందుకో తెలుసా..?

భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ఢోబాల్ ఫోన్, ఇంటర్నెట్ వాడరట. తన రోజూవారీ కార్యకలాపాల్లో వాటికి చోటివ్వరట. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. "నేను ఇంటర్నెట్ ఉపయోగించనన్నే మాట నిజమే. ఫోన్ కూడా వాడను. కుటుంబ సభ్యులు, ఇతర దేశాల్లోని ప్రజలతో మాట్లాడేందుకు కొన్ని సందర్భాల్లో మాత్రమే ఉపయోగిస్తాను. అది కూడా అవసరం అనుకుంటేనే. అవి రెండూ లేకుండా విధులు నిర్వర్తించేలా ప్లాన్ చేసుకుంటాను. కమ్యూనికేషన్‌కు చాలా



మార్గాలు ఉన్నాయి. అందులో ప్రజలకు తెలియనివి ఎన్నో ఉన్నాయి. వాటిని కూడా పరిచయం చేయాలి" అని ఢోబాల్ సూచించారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. 1945లో ఉత్తరాఖండ్‌లో జన్మించిన ఢోబాల్.. 1968లో ఐపీఎస్‌లో చేరారు. విధుల్లో చూపిన ధైర్యసాహసాలకుగానూ కీర్తిచక్ర అందుకున్నారు. ఆ అవార్డు అందుకున్న పిన్నవయస్కుడైన పోలీసు ఆఫీసర్ ఆయనే కావడం విశేషం. మిజోరం, పంజాబ్, ఈశాన్య ప్రాంతాల్లో చోటుచేసుకున్న తిరుగుబాటు వ్యతిరేక ఆపరేషన్లలో కీలకంగా వ్యవహరించారు. కేరళ క్యాడర్‌కు చెందిన ఆయన నిఘా, అంతర్గత భద్రతా విభాగాల్లో ఎక్కువకాలం పనిచేశారు. జాతీయ భద్రతా నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించారు. వాటిల్లో 2016 సర్జికల్ స్ట్రైక్స్, 2019 బాలాకోట్ స్ట్రైక్స్ ఉన్నాయి.

## అత్యాచార ఆరోపణలు.. ఎమ్మెల్యే అరెస్ట్

అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న కేరళ ఎమ్మెల్యే రాహుల్ మామ్‌కుటత్తిల్ ను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. పాలక్కాడ్‌లోని ఒక హోటల్ నుంచి కస్టడీలోకి తీసుకున్నారు. ఇటీవల ఓ యువతి అతడిపై అత్యాచార ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఈ అరెస్టు చోటుచేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రాహుల్ మామ్‌కుటత్తిల్ తమను లైంగికంగా వేధిస్తున్నట్లు గతంలో ఓ నటి, మరో యువతి అతడిపై ఫిర్యాదు చేశారు.



దాంతో అత్యాచార కేసులు నమోదయ్యాయి. వాటిల్లో ముందస్తు బెయిల్ పొందారు. ఇటీవల మరో యువతి కూడా అతడిపై ఆరోపణలు చేసింది. రాహుల్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని.. అనంతరం గర్భాన్ని తొలగించుకోవాలని బెదిరించాడంటూ ఫిర్యాదు చేసింది. తనను వివాహం చేసుకుంటానని నమ్మించి మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేసినట్లు ఆరోపించింది. రాజకీయంగా అతడికి పలుకుబడి ఉండడంతో ఇన్ని రోజులు పోలీసులకు ఫిర్యాదు చేయలేకపోయానని.. అయితే ఎమ్మెల్యేపై రేప్ కేసులు నమోదుకావడంతో తాను కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. ఇక అప్పటి నుంచి పరారీలో ఉన్న అతడిని పాలక్కాడ్‌లో తాజాగా అరెస్టు చేశారు. వరుస లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అతడిని బహిష్కరించింది

## చేతులు లేకున్నా.. చకచకా చాయ్

జీవితంలో మనం ఓడిపోయామనిపించే సందర్భాలు కొన్ని వస్తాయి.. ఆ సమయంలో కాస్త ధైర్యంగా నిలబడితే చాలు, ఆ తర్వాత జీవితం ఆశాజనకంగా మారుతుందని మధ్యప్రదేశ్‌లోని ఛింద్‌వాడాకు చెందిన సంతోష్ కహార్ నిరూపించారు. 20 ఏళ్ల క్రితం పొలం పని చేస్తుండగా వరి నూర్పిడి యంత్రం ప్రమాదంతో సంతోష్ తన రెండు చేతులను కోల్పోవాల్సి వచ్చింది. మొదట్లో కుంగుబాటుకు గురైనా, ఆ తర్వాత ధైర్యంగా నిలబడి గత పదేళ్లుగా ఓ హోటలులో టీ మాస్టరుగా పనిచేస్తూ తన కుటుంబాన్ని ఆయన పోషిస్తున్నారు. "కొత్తలో ఇబ్బందిగా అనిపించినా, ఇప్పుడు గ్యాస్ వెలిగించడం.. టీ పెట్టడం.. వడకట్టి వినియోగదారులకు అందించడం ఇలా ప్రతి పని సులువుగా మారిపోయింది. నిత్యం వందలాది మందికి టీ అందిస్తూ నాకు చేతులు లేవనే విషయమే మరచిపోయాను" అని సంతోష్ తెలిపారు. చేతులు ఉన్నవారు కూడా ఆయనంత వేగంగా పనిచేయలేరని హోటలు యజమాని విజయ్ పట్వా ప్రశంసించారు.



# అందాల అగ్గిపుల్ల చామంతి!

**చలికాలం వచ్చిందంటే చాలు... ఎక్కడ చూసినా చామంతి పూలే కనిపిస్తాయి. వాటిల్లో ఎన్నెన్ని రకాలు! అవన్నీ మనసుకి ఎంత ఆహ్లాదాన్నిస్తాయో కదా! అయితే, వీటిల్లో కాస్త ప్రత్యేకంగా ఉండేది మ్యాచ్‌స్టిక్ క్రిసాన్తిమమే. చూడగానే ఆకట్టుకునే దీన్ని ఎలా పెంచుకోవాలో తెలుసా?**

అగ్గిపుల్ల చామంతి... పేరుకు తగ్గట్లే ఈ పువ్వు రేకలు మ్యాచ్ స్టిక్‌ని తలపిస్తాయి. ఇది హైబ్రిడ్ రకం. పూల రేకలు సన్నని గొట్టాల్లా మెలి తిరిగి బంగారు పసుపు రంగు చివర ఎర్రటి వర్ణంతో కనువిందు చేస్తాయి. చలి పెరిగే కొద్దీ ఎరుపు వర్ణం ఎక్కువవుతుంది. ఈ రకం మొక్కల్ని విత్తనాల ద్వారా కాకుండా కొమ్మ కత్తిరింపులతో పెంచుతారు. దాదాపు రెండు అంగుళాల పొడవు వరకే కాదు... గుబురుగా, దృఢంగా పెరుగుతుంది. ఆకులు ఆకుపచ్చ రంగులో సువాసనతో ఉంటాయి. దీన్ని నేలలోనే కాదు కుండీల్లోనూ సులువుగా పెంచుకోవచ్చు.

**ఎలా పెంచాలంటే...**

అగ్గిపుల్ల చామంతిని పెంచడానికి కనీసం 68 గంటల ఎండ అవసరం. నీరు నిలవని సారవంతమైన నేలలో నాటుకోండి. మట్టి పైపొర ఎండిపోయినప్పుడు మాత్రం లోతుగా నీళ్లు పోయండి. ఆకులపై నీళ్లు చల్లొద్దు. ఫాస్ఫరస్ ఎక్కువగా ఉన్న ఎరువుని అందిస్తే బాగా ఎదుగుతుంది. దీనికి గాలి ధారాళంగా ప్రసరిస్తే ఆరోగ్యంగా ఉంటుంది. చీడపీడల్ని తగ్గించుకోవాలంటే సర్ఫ్‌నీళ్లను స్ప్రే చేయండి చాలు. ఇలా సరైన సంరక్షణ చేపడితే ప్రతి సంవత్సరం తిరిగి పూస్తుంది.











# 'ఓట్స్'తో మెరిసే చర్మం!

**ఓట్స్.. పోషకాహారంగా దీనికి పేరుంది. అయితే దీన్ని సౌందర్య పోషణలోనూ భాగం చేసుకోవడం వల్ల అందం ఇనుమడిస్తుందంటున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం రండి..**





**ముఖ కాంతికి..**

ఓట్‌మీల్ మంచి ఫేస్‌వాష్‌గానూ పనిచేస్తుంది. గోరువెచ్చటి నీటిలో కొన్ని ఓట్స్ వేసి పేస్ట్‌లా చేసుకోవాలి. దీనికి టీస్పూన్ తేనె కలిపి.. ఈ మిశ్రమంతో ముఖంపై మునివేళ్లతో గుండ్రంగా రుద్దాలి. తద్వారా చర్మ రంధ్రాల్లో పేరుకున్న దుమ్ము, ధూళి తొలగిపోయి ముఖం శుభ్రపడుతుంది. అలాగే తేనెలోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాల వల్ల చర్మం కాంతివంతమవుతుంది అంటున్నారు నిపుణులు.

**తేమ నిలిచి ఉండేలా..**

మనం రోజూ ఎన్నో పనులతో అలసిపోతుంటాం.. ఇలాంటి సమయంలో గోరువెచ్చటి నీళ్లతో స్నానం చేస్తే ఎంతో హాయిగా ఉంటుంది. అయితే ఇందులో ఒక కప్పు ఓట్స్, కొన్ని చుక్కల లావెండర్ నూనె వేయాలి. ఈ మిశ్రమంతో స్నానం చేస్తే మరింత మంచి ఫలితం ఉంటుంది. ఇందులో ఉపయోగించిన ఓట్స్ చర్మాన్ని శుభ్రం చేయడంతో పాటు తేమ నిలిచి ఉండేలా చేస్తుంది. అలాగే లావెండర్ చర్మాన్ని సువాసనభరితం చేస్తుందని చెబుతున్నారు నిపుణులు. దురద, అలర్జీ.. వంటివి క్రమంగా తగ్గుముఖం పడతాయని కూడా సూచిస్తున్నారు.

# గులాబీ మొక్క ఏపుగా పెరగాలంటే..!

**పెరట్లో మనకు ఇష్టమైన మొక్క ఏదంటే గులాబీ అనే చెప్తాం. అందుకే రంగురంగుల గులాబీ పూల మొక్కల్ని పెంచుకుంటుంటారు చాలామంది. అయితే ఈ మొక్క ఏపుగా పెరగాలని, నిండుగా విరబూయాలని బయటి నుంచి తెచ్చిన ఎరువులు వేస్తుంటారు కొందరు. కానీ ఇంట్లో మనం వృథాగా పడేసే కొన్ని పదార్థాల్లో గులాబీ మొక్క ఎదుగుదలకు కావాల్సిన సకల పోషకాలు లభిస్తాయంటున్నారు నిపుణులు. మరి, అవేంటో తెలుసుకుందాం రండి..**





* అరటి పండ్లను తిని తొక్కల్ని పడేస్తుంటాం. కానీ ఈ తొక్కల్లో పొటాషియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది గులాబీ మొక్క ఎదుగుదలకు కావాల్సిన పోషణను అందించి పూల ఉత్పత్తిని పెంచుతుంది. కాబట్టి అరటి తొక్కల్ని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసి గులాబీ మొక్క మొదట్లో వేయండి. అవి భూమిలో కలిసిపోయి మొక్కకు కావాల్సిన పోషణను అందిస్తాయి.
* ఆవు పేడలో నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాషియం.. వంటి అత్యవసర పోషకాలుంటాయి. ఇవి మట్టి నాణ్యతను పెంచడంలో దోహదం చేస్తాయి. అలాగే మొక్కకు పోసిన నీటిని పీల్చుకొని ఎక్కువ సమయం తేమగా ఉండేలా చేస్తాయి. కాబట్టి గులాబీ మొక్క నాటేటప్పుడు ఉపయోగించే మట్టిలో కాస్త పేడ కలుపుకోవడం లేదంటే మొక్క మొదట్లో కొద్దిగా ఆవు పేడను చల్లడం.. వంటివి చేస్తే ఫలితం ఉంటుంది. ప్రస్తుతం ఈ పేడ పొడి రూపంలో కూడా దొరుకుతోంది.
* మార్కెట్లో లభించే బోన్ మీల్ పౌడర్‌ని గులాబీ మొక్కకు ఎరువుగా వేయచ్చంటున్నారు నిపుణులు. ఇందులో అధిక మొత్తంలో ఉండే ఫాస్ఫరస్ మొక్క ఆరోగ్యంగా ఎదగడానికి, పూల ఉత్పత్తిని పెంచడానికి ఉపయోగపడుతుంది.
* కాఫీ, టీ పొడి పిప్పిని పడేస్తుంటారు చాలామంది. కానీ వాటిని మొక్క మొదట్లో వేస్తే దానికి ఎరువుగా పనికొస్తుందంటున్నారు నిపుణులు. ఇందులో ఉండే నైట్రోజన్, ట్యానిన్లు గులాబీ పువ్వులు విరగబూసేలా చేస్తాయని చెబుతున్నారు.
* వృథా అంటూ గుడ్డు పెంకుల్ని పడేస్తుంటాం.. కానీ వీటితో బహుళ ప్రయోజనాలున్నాయి. క్యాల్షియం అధికంగా ఉండే ఈ పెంకులు మొక్క చీడపీడల బారిన పడకుండా కాపాడి ఆరోగ్యంగా ఎదిగేలా చేస్తుంది. కాబట్టి గుడ్డు పెంకుల్ని క్రష్ చేసి ఈ పొడిని మొక్క మొదట్లో వేస్తే.. అది ఆ మట్టిలో కలిసిపోయి మొక్కకు పోషణను అందిస్తుంది.
* వీటితో పాటు కాయగూరల వ్యర్థాలతో ఇంట్లో తయారుచేసే కంపోస్ట్ ఎరువును కూడా గులాబీ మొక్కలకు వాడచ్చు.

# సినిమా

## ఫ్యాన్స్‌కు పండుగ



దళపతి విజయ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న జన నాయగన్ సినిమా వాయిదా పడటం ఇటీవల కాలంలో తమిళ సినీ పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. విజయ్ కెరీర్‌లో చివరి సినిమాగా ప్రచారం పొందిన ఈ చిత్రం భారీ అంచనాల మధ్య పొంగల్ బరిలో నిలవాల్సి ఉండగా సెన్సార్ సమస్యలు అడ్డు పడ్డాయి. హైకోర్టు నుంచి కొంత ఊరట లభించినప్పటికీ సెంట్రల్ సెన్సార్ బోర్డు నుంచి తుది అనుమతి రాకపోవడంతో రిలీజ్ ఆగిపోయింది. తమ అభిమాన హీరో చివరి సినిమా థియేటర్లకు రాకపోవడంతో ఫ్యాన్స్ తీవ్ర నిరాశ చెందారు. ఇలాంటి పరిస్థితుల్లో విజయ్ ఫ్యాన్స్‌కు నిర్మాత కలైపులి ఎస్. థాను ఓ గుడ్ న్యూస్ చెప్పాడు. 2016లో విజయ్ హీరోగా, దర్శకుడు అట్లీ తెరకెక్కించిన యాక్షన్ థ్రిల్లర్ తేరి మళ్లీ వెండితెరపై సందడి చేయనుంది. తేరి రిలీజ్‌కి 10 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జనవరి 15న తమిళనాడులో గ్రాండ్‌గా రీరిలీజ్ చేయనున్నట్లు థాను ప్రకటించాడు. ఈ ప్రకటనతో విజయ్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా తెలుగులో పోలీసోడు పేరుతో విడుదలై అప్పట్లో భారీ విజయం సాధించింది.

## తెలుగు అమ్మాయిలను గుర్తించరు



అనన్య నాగళ్ల గురించి ప్రత్యేకంగా పరిచయం చేయనక్కర్లేదు. 'మల్లేశం'తో హీరోయిన్‌గా మారిన ఈ చిన్నది వరుసగా సినిమాలు చేస్తూ మెప్పిస్తుంది. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ 'వకీల్ సాబ్' మూవీలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇక సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే అనన్య, తాజాగా టాలీవుడ్ ఇండస్ట్రీ పనితీరుపై ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేసింది. బొంబాయి నుంచి వచ్చిన హీరోయిన్లకు లభించేంత స్పీడ్‌గా తెలుగు అమ్మాయిలకు చాన్సులు రావడం లేదని పేర్కొంది. 'నేను ముంబై నుంచి వచ్చానని చెప్తుంటే అవకాశాలు త్వరగా వచ్చేవేమో. కానీ ఇండస్ట్రీలో దీర్ఘకాలిక కెరీర్ కొనసాగించాలంటే మాత్రం తెలుగు అమ్మాయిలే సరైన ఎంపిక. 'వకీల్ సాబ్' వంటి పెద్ద సినిమా తర్వాత వరుసగా అవకాశాలు వస్తాయని ఆశించినప్పటికీ, మధ్యలో కొంత గ్యాప్ వచ్చింది. నన్ను కేవలం ట్రెడిషనల్ పాత్రలకే పరిమితం చేయొద్దు. అవసరమైతే గ్లామర్ రోల్స్ చేయడానికి కూడా నేను రెడీ. అందుకే సోషల్ మీడియాలో ఫొటోషూట్‌ల ద్వారా నా ఇమేజ్‌ను మార్చుకునే ప్రయత్నం చేస్తున్నా ఐదేండ్ల కెరీర్‌లో కరోనా కారణంగా రెండేళ్లు నష్టపోయినా, ప్రస్తుతం ఏకంగా ఏడు సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి' అంటూ చెప్పుకొచ్చింది ఈ తెలుగు బ్యూటీ. అనన్య చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

## తీన్మార్ స్టెప్స్



మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం భర్త మహాశయులకు విజ్ఞప్తి. ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి కిశోర్ తిరుమల దర్శకత్వం వహించగా, సుధాకర్ చెరుకూరి నిర్మాతగా వ్యవహరించారు. భీమ్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా జనవరి 13న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే రిలీజైన పోస్టర్లు, ట్రైలర్‌కు మంచి స్పందన రావడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో నిన్న రాత్రి హైదరాబాద్‌లో ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు కిశోర్ తిరుమల, హీరోయిన్లు ఆషికా రంగనాథ్,

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.